శ్రీ రామ చంద్ర మిషన్®
మే 2010
సంచిక 3 సంపుటి 3
India ECHOES
ONE WORLD ONE HUMANITY
For Private Circulation Only

# బాబూజీ మహారాజ్ 111వ జయంత్యుత్సవాలు





బాబూజీ మహారాజ్ 111వ జయంత్యుత్సవాలు తిరుప్పూరు డి.జి. పార్క్‌లో 29 ఏప్రిల్ నుండి మే 1, 2010 వరకూ జరిగాయి. సుమారు 9000 మంది అభ్యాసీలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. 29వ తేదీన మాస్టర్ సత్సంగ్ నిర్వహించి, ఆ తరువాత చాలా నూతన ప్రచురణలను విడుదల చేశారు. 30వ తేదీన మాస్టర్ సత్సంగ్ నిర్వహించిన తరువాత బాబూజీ మహారాజ్ నుండి అందిన మూడు సందేశాలను చదివి వినిపించారు. ఆ తరువాత 9 వివాహాలు జరిపించారు. ఏప్రిల్ 19, 2010 న (బాబూజీ మహరాజ్ మహాసమాధి) అందిన మొదటి సందేశంలో బాబూజీ ఇలా అన్నారు – "ఈ ఆత్మ అభిలషించే దివ్యత్వం అనే పరమ లక్ష్యం వైపు చేసే తన ప్రయాణంలో ఆత్మ వికాసం జరగటానికి మన మార్గం అన్ని విధాలా జనిచేస్తుంది. వారికి (అభ్యాసీలకు) మొదటి నుండి మౌలికమైన అంశాలన్నీ అందజేయబడ్డాయి. తమ ప్రయత్నమూ, పట్టుదలల ద్వారా ఎదగవలసిన బాధ్యత అభ్యాసీలపై ఉంది."


ఏప్రిల్ 29, 2010న అందిన రెండవ సందేశంలో – "ఇక్కడ క్రింద జరుగుతున్న ఈ విశ్వాసంతో కూడిన ఆత్మల సమావేశం స్పృశించే విధంగా ఉంది. నిజమైన ప్రేమ గీతం మా వైపు పైకి ఎగసి వస్తోంది... ఈ జన్మదినోత్సవ వేడుకలకే పరిమితం గాక మిషన్ యావత్తు కూడా ఈ సందర్భానికి స్పందిస్తోంది. ఇది దివ్య ప్రవాహాన్ని ఆకర్షించి హృదయాలను కాంతివంతం చేస్తోంది.

30వ తేదీ ఉదయం అందిన సందేశంలో, ప్రత్యేకంగా మాస్టర్‌ను సంబోధిస్తూ, బాబూజీ ఇలా అన్నారు – "కుమారా, నీవు మనుషులకు నాయకుడవు. జన్మతః నీవు నిర్వాహకుడివి. నీలో ఉన్న ఈ ప్రజ్ఞ మన మిషన్‌లో నీకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తోంది. తద్వారా రానున్న కొన్ని శతాబ్దాల వరకూ నీకు ఆరాధించదగ్గ హోదా ఉండగలదు... ఏది లేకపోతే ఈ ప్రపంచం ఎప్పుడో ఏమీ గాకుండా పోయేదో, అటువంటి విశిష్ట శక్తిని గుర్తించి, రేపటి ప్రపంచం మేలు నాశించి సమైక్యంగా ఉండుగాక."

సాధకుడికి గాని భక్తుడికి గాని ఉండవలసిన మూడు ఆవశ్యకమైన విషయాలు మాస్టర్ చెప్పారు – మాస్టర్‌తో సత్సంగం, మాస్టర్ పట్ల ప్రేమ, మాస్టర్ పట్ల విధేయత, మన నిత్య సాధన ద్వారా మనలోని ఆ దివ్య జ్యోతి ఎప్పుడూ వెలుగుతూండేలా చూసుకోవాలి. బాబూజీ మహారాజ్‌తో కూడి ఉన్న రోజుల్లో, అభ్యాసీలు గుండెల నిండా ప్రేమతో, ఎటువంటి ఆధ్యాత్మికోన్నతినీ ఆశించకుండా భండారాలకు ఏ విధంగా వచ్చేవారో జ్ఞాపకం మాస్టర్ చేసుకున్నారు. "ఇదేమీ ఇచ్చి పుచ్చుకునే పరిస్థితి కాదు. ఇది, నీకున్నవన్నీ

For the complete audio of this speech please visit http://www.sahajmarg.org/audio/talk/april-30-2010-tiruppur



మైదానంలో అమర్చి, ఆయన ఇష్టప్రకారం, ఆయన ఇవ్వదలచుకున్నప్పుడు, అర్హత ఉందని ఆయన కనిపించినప్పుడు ఆయన యిచ్చినది స్వీకరించే ప్రయత్నం."

"సహజమార్గం సరళమైన జీవితాన్ని గడపమంటుంది... మీలో ప్రతి ఒక్కరూ మీ వ్యక్తిగత జీవితంలో సరళంగా తయారవ్వాలి, మీ అవసరాలను తగ్గించుకోవాలి. బాబూజీ మహారాజ్ హామీ ఇచ్చింది మన అవసరాలు తీరగలవనీ, కోరికలతో అసలు పనే లేదనీ గుర్తుంచుకుని మీ కోరికలను సరళంగా మార్చుకోవాలి. రాత్రి భోజనం తరువాత LMOISకు చెందిన ఉపాధ్యాయుల బృందంచే నృత్య కార్యక్రమం, ముంబై అభ్యాసీల ద్వారా ఒక నాటకం, డా॥ జయంతి, కుమరేష్‌ల ద్వారా ఒక సంగీత కార్యక్రమం జరిగాయి. అభ్యాసీలందరూ ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగి ఆనందించారు. ఈ ఉత్సవం అందరికీ మాస్టరుకు సేవ చేస్తూ ఆయన పనిలో పాల్గొనే అవకాశాన్నిచ్చింది.





## మాస్టర్‌గారి పర్యటనలు

### చెన్నై

జబల్‌పూర్‌లో బసంత్ ఉత్సవముల తదుపరి మాస్టర్ ఫిబ్రవరి 10వ తేదీన చెన్నైకు తిరిగివచ్చారు. వెను వెంటనే LMOISలో జరుగుతున్న నిర్మాణ కార్యక్రమములను పర్యవేక్షించారు. చిన్నపిల్లవానికి ఉండే అత్యుత్సాహము వారిలో కనపడుతూ ఉండగా, గత కొద్దివారాలుగా శ్రమతో కూడిన ప్రయాణం చేసినప్పటికీ వారు విశ్రాంతి తీసుకోరెందుకు అని అభ్యాసీలు ఆశ్చర్యపోయారు. తదుపరి రోజులలో మాస్టర్ అవసరమైన విశ్రాంతి తీసుకోవడం కనిపించింది.



ఫిబ్రవరి 15వ తేదీ మాస్టర్ రష్యా నుండి వచ్చిన అభ్యాసీలతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నారు. శాస్త్రాలు, దేవాలయాలు, మతాచార సాధనలు మొదలైన వాటిని గూర్చి మాట్లాడారు. మన జీవితలక్ష్యం మన స్వగృహాన్ని చేరుకోవడమే, అందుకు ఉపయోగించు మార్గాన్ని మతం అంటారు కానీ ప్రపంచ మానవాళిని మతం విడదీస్తుంటే ఆధ్యాత్మికం ఏకం చేస్తుంది.

భయాన్ని ఎలా తొలగించుకోవాలి అన్న ప్రశ్నకు, వారు క్రైస్తవమతంలో, 'వాస్తవమైన ప్రేమ భయాన్ని తొలగిస్తుంది' అని జీసస్ అన్నాడు. మనకు నిజమైన ప్రేమ లేదు, మనకు ప్రేమ అనేది కూడా లేదు, మనకు కేవలం బంధం అనేదే ఉంది, మనకు ఆధారపడడం అనేది ఉంది. మనకు అవసరం అనేది ఉంది. మనం నిజంగా ప్రేమించము. ప్రేమ ఒక్కటే భయాన్ని పోగొడుతుంది. నీ తండ్రి పట్ల నీకు భయం ఉన్నట్లయితే నీవు నీ తండ్రిని ప్రేమించలేవు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని నీవు చెబితే, నీవు దానిని తప్పక పాటించాలి. కేవలం నామమాత్రంగా కాదు.

తదుపరి కొద్ది రోజులు మాస్టర్ అభ్యాసీలను, విదేశాలనుండి వచ్చిన అభ్యాసీలను కలుసుకోవడంలో తీరిక లేకుండా ఉన్నారు. ప్రతీరోజూ సాయంత్రాన్ని వారు కాటేజ్ బయట గల పచ్చికబయలుపై కూర్చుని అభ్యాసీలతో సంభాషిస్తూ సామాన్యంగా అదృష్టవశాత్తు అక్కడ ఉన్నవారికి సిట్టింగ్ ఇచ్చి ముగించేవారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



మాస్టర్ అభ్యాసీలతో, ముంబై







ఫిబ్రవరి 25వ తేదీ మాస్టర్ ధ్యానమందిరంలో సత్సంగం నిర్వహించి, వివాహములను కొన్నింటిని జరిపారు.

ముంబై నుండి 400 మంది గల అభ్యాసీల పెద్ద సమూహము ఒకటి మాస్టర్‌తో గడపడానికి వచ్చారు. మాస్టర్ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తరచూ సిట్టింగ్ ఇస్తూ వారిలో చాలామందిని వ్యక్తిగతంగా కలుసుకున్నారు. శనివారం సాయంత్రం డార్మిటరీ A నందు వారిని కలుసుకుని మాట్లాడారు. ఈ రోజుల్లో సెంటర్లన్నింటికీ తాను ప్రయాణం చేయడం కష్టతరం అగుచున్నందున చెన్నైకు వచ్చిన తనతో ఉన్నందున అభ్యాసీలందరకూ వారు ధన్యవాదాలు తెలిపారు. తరచూ అందరూ వస్తూ ఉంటారని తాను ఆశిస్తున్నానని వారన్నారు.

ఫిబ్రవరి 28న ముంబై నుండి వచ్చిన అభ్యాసీలు బాబూజీ మహరాజ్ జీవనంపై ఒక ప్రత్యేక రూపకాన్ని ప్రదర్శించారు. సమావేశం తదుపరి మాస్టర్ ఇందలి పాత్రధారులను కాటేజ్‌లో కలుసుకున్నారు. బాబూజీగారిలో గల మధురస్మృతులను గుర్తుచేసుకుంటూ వారితో గడిపారు. వాతావరణం దివ్యత్వంతో నిండినదై తాము వాస్తవానికి షాజహాన్‌పూర్‌లో ఉన్నామన్న భావన ప్రతీ ఒక్కరికీ కలిగింది.

### త్రిచీ

మాస్టర్ 30 మంది అభ్యాసీలతో కలిసి త్రిచ బయలుదేరారు. త్రిచీ చేరుకోగానే స్థానిక అభ్యాసీలు వారికి స్వాగతం పలికారు. మాస్టర్ నేరుగా సిటీ సెంటర్ నుండి దాదాపు 8 కి.మీ. దూరంలోకి జానకీ ఫామ్స్‌కు వెళ్ళారు.

మార్చి 3వ తేదీ బుధవారం ఆశ్రమంలో మాస్టర్ సత్సంగం నిర్వహించారు. వారు తిరిగి వచ్చేటప్పుడు గోశాలకు వెళ్ళి అప్పుడే పుట్టిన 5 ఆవుదూడలకు పేర్లు పెట్టారు. మాస్టర్ ఉల్లాసపూరితంగా ఉండి, వాటికి పేర్లు పెడుతూ ఎంతో ఆనందించారు.

మార్చి 4వ తేదీ మాస్టర్ జానకీఫామ్స్‌లోని పొలాలలో వరినాటు పనులను పర్యవేక్షించడానికై వెళ్ళారు. పొలాలలో బురదగా ఉన్నప్పటికీ అభ్యాసీలు చాలామంది వరినాటు పనులలో పాలుపంచుకున్నారు. అక్కడ అంతటా పండగ వాతావరణమువలే ఉన్నది. అక్కడ ఉన్న అభ్యాసీలందరికీ మాస్టర్ సాయంత్రం సత్సంగం నిర్వహించారు. మాస్టర్ బయటకు వచ్చి ఇంటి బయటగల పచ్చికబయలులో కూర్చుని విదేశాలనుండి వచ్చిన అభ్యాసీలను కలుసుకున్నారు. తరువాత వారు సత్సంగం నిర్వహించారు.

మార్చి 7వ తేదీ మాస్టర్ ధ్యానమందిరంలో సత్సంగం నిర్వహించగా స్థానిక అభ్యాసీలు కూడా చాలామంది సత్సంగంలో పాల్గొన్నారు. మాస్టర్ ఆరోగ్యంగా, ఉల్లాసంగా కనిపించారు. వారు ఇక్కడ ఉన్న రోజుల్లో కొన్ని సందర్భాలలో ఫామ్ చుట్టూ నడవడానికై బయటకు వచ్చేవారు. తనకెంతో అవసరమైన విశ్రాంతితోబాటుఆ తాను ఎంతో ఎయ్యవలసిన పనిని కూడా కొనసాగించారు. ఖరగ్‌పూర్ మీదుగా కోల్‌కతకు వెళ్ళడానికి మార్చి 10వ తేదీ చెన్నైకి తిరిగివచ్చారు.

### క్రెస్ట్ - ఖరగ్‌పూర్

12వ తేదీన మాస్టర్ క్యాంపస్‌కు వచ్చి సాయంత్రం 5 గంటలకు సత్సంగం నిర్వహించారు. రెండవ (NPTP) నూతన ప్రశిక్షకుల శిక్షణకార్యక్రమము మార్చి 12 నుండి 14 వరకూ ఇక్కడ జరిగింది. ఈ మధ్యకాలంలో తయారుచేసిన ప్రశిక్షకులకు సహజ మార్గ విభిన్న అంశాలపై జాగృతి కలుగచేస్తూ, వారు ప్రశిక్షకులుగా తమ విధులను నెరవేర్చు సౌకర్యాన్ని ఈ సమావేశము కలుగచేస్తుంది.

మాస్టర్ 'గజీబో' ను ప్రారంభించి తన చుట్టూ ఉన్న అభ్యాసీలతో విశ్రాంతిగా కూర్చున్నారు. అభ్యాసీలు ఇతర సమయాలలో ఇక్కడకు వచ్చి కూర్చోవచ్చా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా "కూర్చోవచ్చు, ఇది అందరికోసం" అని సమాధానమిచ్చారు. ఈ ప్రదేశాన్ని శుభ్రంగా, స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచాలని వారు విస్పష్టంగా చెప్పారు. తదుపరి మాస్టర్ గంగ మరియు గణేష్ విగ్రహాలు నిలుపవలసిన స్థలాన్ని చూపుతూ ఆధార నిర్మాణాలను గూర్చి చర్చించారు. రానున్న రోజులలో విగ్రహాలను నిలుపు పనులను మాస్టర్ పర్యవేక్షించే వీలు కల్పిస్తూ మరుసటిరోజునుండే పని ప్రారంభించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎకోస్ ఇండియా న్యూస్‌లెటర్











15 నుండి 21 మార్చి వరకూ క్రెస్ట్ సౌకర్యం, అంతర్జాతీయ సమావేశానికి ఇరాన్ నుండి వచ్చే అభ్యాసీలకు ఆతిథ్యమివ్వబోతోంది. మాస్టర్‌గారి సమక్షంలో కొన్నిరోజులు గడపడానికై వారు ఆహ్వానింపబడ్డారు.

మాస్టర్ ధ్యానమందిరంలోకి నడుస్తూ, ఉత్సాహపూరితమైన "సలామ్"తో సత్సంగములు ఎన్నింటినో నిర్వహించారు. ఇరానియన్లు అంతే ఉత్సాహముతో 'సలామ్' అంటూ ముక్తకంఠంతో ప్రతిస్పందించారు. ఇరానీ అభ్యాసీలకు జరిగిన సమావేశంలో 30 మంది ప్రశిక్షకులకు జరిగిన ప్రశిక్షకుల సమావేశంలో, ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మాస్టర్ పాల్గొన్నారు. యువత సమావేశము, ప్రతీదినం చేయవలసిన సాధనను స్పష్టీకరిస్తూ ఒక కార్యక్రమం, స్త్రీలపాత్ర, దశనియమములు, నైతికత మరియు సౌశీల్య నిర్మాణం, విబిఎస్‌సి, మొదలైన వివిధ కార్యక్రమాలు ఇరానీ అభ్యాసీలకొరకై నిర్వహించారు. ఇరాన్ దేశానికై మాస్టర్ అయిదుగురిని ప్రశిక్షకులుగా తయారుచేసారు. వారాంతంలో అందరికీ మాస్టర్‌తో ప్రశ్నోత్తరాల సమావేశం జరిగింది.

మాస్టర్‌గారి వద్దకు ఇరానీ అభ్యాసీలు విచ్చేయడం యాధృచ్ఛికంగా ఇరానీయన్ నూతన సంవత్సరం అయ్యింది. చెహర్-షన్‌బే-సూరీ అని పిలవబడే ఒక సంప్రదాయమైన కార్యక్రమాన్ని గత మంగళవారం సాయంత్రం వారికి సంతోషాన్ని అధికం చేస్తూ నిర్వహించిన నౌరజ్ ముందుగా జరిపారు. మూడు చిన్న నెగడులను అంటించి, వాటి చుట్టూ డప్పుల నాదానికి, పాటలకు అనుగుణంగా నృత్యం చేసారు. ఈ సంప్రదాయాన్ని చూడడానికై మాస్టర్ తన గోల్ఫ్‌కారులో వచ్చారు.

మార్చి 20వ తేదీన ఇరానీయుల నూతన సంవత్సరం నౌరజ్ ఒక సంప్రదాయబద్ధమైన బల్లను భోజనశాలలో ఏర్పాటుచేసి, బల్లపై అమర్చిన పదార్థముల ప్రాముఖ్యత గూర్చి మాస్టర్‌గారికి స్వల్ప వివరణ ఇచ్చారు. స్వల్ప వ్యవధిగల నృత్య, సంగీత కార్యక్రమము తదుపరి ఇరానీయులు తయారు చేసిన రాత్రి భోజనమును మాస్టర్ అదే విధంగా ఆ భోజనశాలలో ఉన్నవారందరూ ఎంతగానో ఆస్వాదించారు. ఇరానీయుల నూతన సంవత్సర ఆగమనాన్ని ఉద్దేశిస్తూ ఒక సత్సంగం రాత్రి గం.10.30 ని॥లకు ఉంటుందన్న ప్రకటన ఆ రోజుకు, వారి పర్యటనకూ పరిపూర్ణతను చేకూర్చింది.

మార్చి 17వ తేదీ మాస్టర్ గంగ మరియు గణేష్‌ల విగ్రహాలను నిలబెట్టడాన్ని పర్యవేక్షించారు. మార్చి 21న వారు కోల్‌కతకు తిరిగి వచ్చి సో॥ అజయ్‌భట్టర్ ఇంట బస చేశారు. కంట తడిపట్టిన అభ్యాసీలకు వీడ్కోలు పలికి వారు 24వ తేదీ చెన్నైకు బయలుదేరారు. ఇరాన్‌నుండి వచ్చిన అభ్యాసీలు తమ కన్నీళ్ళద్వారా తమ ప్రేమను తెలుపుతున్నారా అన్నట్లు కనిపించినా, తమ ప్రియతమ గురుదేవులతో తాము గడిపిన అద్భుతమైన సమయాన్ని తమ హృదయాలలోనికి పదిలపరచుకుని తిరిగి వెళ్ళారు.

## కర్ణాటక సమావేశము

మాస్టర్ చెన్నైకు మరలివచ్చిన తరువాత అస్వస్థతగా ఉండడంతో, కాటేజ్‌కు ఎవ్వరినీ అనుమతించలేదు. ఆదివారం మాస్టర్ సత్సంగం నిర్వహించడం వలన ఆశ్రమంలో ఉన్న అభ్యాసీలు వారిని అప్పుడు చూడడం జరిగింది.

ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకూ కర్ణాటక నుండి వచ్చిన దాదాపు 3000 మంది అభ్యాసీ సమూహాన్ని చూడడం జరిగింది. ఈ మూడు రోజులలో మాస్టర్ పొంగిపొరలే విధంగా వారి హృదయాలను నింపడానికి, అయిదు సత్సంగములను నిర్వహించారు.

ఆశ్రమం మొత్తాన్ని శుభ్రం చేయుటకై మనపాక్కం నూతన ఆశ్రమ మేనేజింగ్ కమిటీ ఎంతో కార్యాన్ని ప్రణాళిక వేయడం జరిగింది. 250 మంది శారీరక బలం కలిగిన వలంటీర్లు మండుటెండలో శ్రమించి ఆశ్రమమంతటా ఉన్న చెత్తను తీసివేసి, మామిడితోట, కంపోస్టింగ్ ప్రాంతం, పార్కింగ్ ప్రాంతం కేంటీన్ మరియు టాయ్‌లెట్ల వంటి అనేకమైన వాటిని శుభ్రం చేసారు. వలంటీర్లు ఉత్సాహంగా చేపట్టిన పెద్దదైన ఈ పనిలో, వారు మాస్టర్ సాన్నిధ్యాన్ని అనుభూతి చెందారు.

మాస్టర్ 3వ తేదీ సాయంత్రం తన కాటేజ్‌నందు టి.వి.లో సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని తరువాత కలుసుకుని వారితో కొంత సమయాన్ని గడిపారు.

పిల్లలచే నిర్వహింపబడిన వైజ్ఞానిక మరియు ఇంద్రజాల ప్రదర్శనలో VBSE పాఠ్యాంశాలలోని అనేక ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది.


ఏప్రిల్ 4వ తేదీ ఆదివారం సత్సంగం తదుపరి సో॥ దొరైస్వామి అయ్యర్ తన భావనలను కొన్నింటిని పంచుకున్నారు. తదుపరి మాస్టర్ ప్రాంతీయ మరియు భాషాభేదాన్ని తొలగించుకోవలసిన ఆవశ్యకతపై క్లుప్తంగా మాట్లాడారు.

తదుపరి వారాన్ని మాస్టర్ ఆశ్రమంలో విశ్రాంతిగా గడిపారు. 9వ తేదీ సత్సంగం తరువాత తొమ్మిది వివాహాలు వారు జరిపారు. 14వ తేదీన తమిళ, మలయాళ నూతన సంవత్సరంనాడు వారు సత్సంగం నిర్వహించగా సుమారు 4500 మంది అభ్యాసీలు సత్సంగమునకు హాజరైనారు.



మాస్టర్ 16వ తేదీ ఉదయం కోయంబత్తూర్ మీదుగా తిరుపూర్‌కు బయలుదేరారు. బాబూజీ మహరాజ్ జన్మదినోత్సవ సందర్భంగా 29, 30 మరియు మే 1 తేదీలకు వారు అక్కడ ఉంటారు.

# కొత్త ప్రచురణలు



## హార్ట్ స్పీక్ 2009






హార్ట్ స్పీక్ 2009, హార్ట్ స్పీకింగ్ అనుక్రమంలో ఒక కొత్త ప్రచురణ. హార్దిక సంవత్సరంలో పర్యటిస్తూ మాస్టర్‌గారిచ్చిన ఉత్తేజభరితమైన ఉపన్యాసములు, సంభాషణలు ఇందు ఉన్నాయి.

| రియాలిటీ ఎట్ డాన్ (కన్నడం – పునః ముద్రణ) | డైలీ రిఫ్లెక్షన్స్ (చైనా భాష) |
|---|---|
|  |  |



| ప్రిన్సిపల్స్ ఆఫ్ సహజ మార్గ్ వాల్యూం-1 | రోల్ ఆఫ్ మాస్టర్ ఇన్ హ్యూమన్ ఎవల్యూషన్ (తమిళం) |
|---|---|
|  |  |



| కామెంటరీ ఆన్ టెన్ మాక్సిమ్స్ (మరాఠీ) | ప్రియతమ్ సే ప్రియతమ్ తక్ కా సఫర్ – భాగ్ 2 |
|---|---|
|  |  |

## తమిళంలో MP3 ప్రసంగముల సేకరణ



తమిళనాడులోని చెన్నై, ట్రిచీ, తిరుప్పూర్, మధురై మొదలైన విభిన్న ప్రాంతాలలో మాస్టర్ ఇచ్చిన అన్ని ప్రసంగములు ఇందు ఉన్నాయి. క్రమంలో ఇది రెండవదై 30 సంవత్సరాల క్రితం 1979లో ఇచ్చిన ప్రసంగమముగా దీనిలో ఉంది. నాలుగు గంటల నిడివిగల రికార్డింగ్ మరియు అద్భుతమైన ఇష్టాగోష్టి సంభాషణలు, ప్రశ్నోత్తరాల భాగాలలో ఆచరణాత్మకమైన ప్రశ్నలను మాస్టర్ గారితో ఇవ్వబడిన సమాధానములు ఉన్నాయి.

## ఫోటో పబ్లికేషన్‌లు విడుదల




### బాబూజీ – ఫోటో ఆల్బమ్

ఈ వరుస క్రమంలో విడుదల కాబోతున్న బాబూజీ వర్ణచిత్రాలు గల మొదట ఆల్బమ్ 20 ఫోటోలు క్లాసిక్ బ్లాక్‌బోర్డ్ పేపర్ ఆల్బమ్‌లో ఉంటాయి.

### ఫోటోగ్రాఫ్‌లు

బాబూజీ గారి ఫోటోలు దాదాపు 20తో పాటు, మాస్టర్‌గారి ఈమధ్యకాలపు ఫోటోలు కలిపి ఉన్నాయి.

### పూర్వపు ఫోటోలు

(బాబూజీ, మాస్టర్‌గారి ఫోటోలు) వివిధ సైజు, ఫ్రేమ్ మరియు మౌంట్‌లలో ఎంపిక చేసుకో వచ్చును.

## VBSE కార్యక్రమములు, ధార్వాడ్

27 మార్చిన ధార్వాడ్ సెంట్రల్ స్కూల్ నందు ఒక VBSE కార్యక్రమము నిర్వహించబడింది. బెంగుళూరు నుండి సో॥ ఆశ మరియు సో॥ మాధురిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇక్కడ జరిగిన ఇటువంటి కార్యక్రమములో ఇది రెండవది ఆగష్టు 09న హుబ్లి నందు VBSE వారిచే నిర్వహించబడిన ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్న SDM సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపల్ సో॥ సాధన ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసినదిగా కోరారు.

విలువల పైనా, విలువలను సాధించే పద్ధతులపైనా, మనస్సు క్రమబద్ధీకరణపైనా, ఇటువంటి విషయాలను ప్రస్తావించటం జరిగింది. పాల్గొన్నవారు అడిగిన ఎన్నో ప్రశ్నల ప్రామాణీకతను బట్టి ఈ కార్యక్రమాన్ని వారు చక్కగా స్వీకరించారని అర్థం అవుతోంది. వారి వారి స్కూళ్ళలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారందరూ అభిప్రాయపడ్డారు.

## వలంటీర్ శిక్షణా కార్యక్రమం, కాకినాడ, ఎ.పి.



కాకినాడ కేంద్రంలో ఫిబ్రవరి 13, 14 తేదీలలో జోన్ స్థాయి రెండు రోజుల కార్యక్రమం జరిగింది. ZIC సో॥ మధు, ఈ కార్యక్రమాన్ని రూపొందించగా కాకినాడ ZIC సోదరులు కె. యదుశూర్య అమలుపరిచారు. ఒక సెంటర్‌లో చేయతగిన కార్యక్రమములకు సంబంధించి సేవాభావం గల వలంటీర్లకు అవగాహన పెంపొందించుటయే ఈ కార్యక్రమ ముఖ్యాంశము. మిషన్ కార్యక్రమాలు ప్రతీ ఒక్కరూ చెప్పడానికి ఇది సహాయపడుతుంది. VBSE ఉపాధ్యాయ శిక్షణకార్యక్రమము, ఓపన్ హౌస్‌ల నిర్వహణ మరియు ఏర్పాటు, హోమ్ గేదరింగ్ మొదలైన అంశాలు ఈ రెండురోజుల కార్యక్రమంలో ఉన్నవి. పిల్లల కార్యక్రమంలో బొమ్మలు వేయుట, వైజ్ఞానిక పద్ధతులపై విషయాలు, నాయకత్వము, ఆటలు మొదలైన వాటికి సమయాన్ని నిర్దేశిస్తూ చూపడం జరిగింది. 150 మందికి పైగా అభ్యాసీలు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ ఎంతో చక్కగా స్వీకరించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





## రేడియో ప్రసారం

కర్ణాటక, టుమ్‌కూర్ రేడియో సిదార్థ్ వారు ఏప్రిల్ 17న సహజ మార్గం గూర్చి తెలుసుకునుటకై ఒక ఇంటర్వ్యూను ఏర్పాటు చేశారు. బెంగుళూరు నుండి వచ్చిన సోదరి వసంతకుమారి కన్నడభాషలో నలభై నిమిషాల పాటు ప్రశ్నలకు సమాధానములనిచ్చారు. సహజమార్గము వ్యక్తిగతంగా చేకూర్చు లబ్ధి, అంతర్గత మార్పుకై ధ్యానం ఆవశ్యకత, సమతుల్య జీవనం, సహజ మార్గ ముఖ్య లక్షణం మరియు మాస్టర్‌గారి పాత్ర వంటి అంశాలు చర్చించుట జరిగింది. SSIT కాలేజ్ నందు కమ్యూనిటీ ఆధారిత FM ఛానల్ రేడియో సిద్ధార్థ వారు వీరు స్థానిక కమ్యూనిటీకి లబ్ధిని చేకూర్చ కార్యక్రమాలను ప్రతీదినం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రసారం చేస్తుంటారు.

## నూతన ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమము

మార్చి 12-14 తేదీలలో నూతన ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమము రెండవ బ్యాచ్‌ను క్రెస్ట్, ఖరగ్‌పూర్ నందు జరిగింది. ప్రతీరోజు కార్యక్రమాలు ఉదయం 6 గంటలకు సమూహ చర్చలతో ప్రారంభమై సత్సంగం, బ్రేక్‌ఫాస్ట్ తదుపరి 9 గంటలకు విస్పర్స్‌లోని ఒక సందేశాన్ని చదివి వినిపించి దానికి సంబంధిత ప్రసంగములు జరిగెడివి. మధ్యాహ్న భోజనానంతరం ప్రతీ ఒక్కరూ అనుకూల భావనలు, అంతరంగ మార్గదర్శకాన్ని అనుసరించుట మరియు సలహా, సంప్రదింపుల ఆవశ్యకతను తొలగించుకొనుట వంటి అంశాలపై సామూహిక చర్చలకై కలవడమైనది.

రెండవ బ్యాచ్‌లోని ముఖ్యాంశము ఏమంటే పశ్చిమం నుండి వచ్చిన ఆరుగురు వక్తలలో 1970లో బాబూజీ మహరాజ్ గారి కాలంలో చేరిన వారు నలుగురు ఉన్నారు. 'సహజ్ మార్గం – జీవన విధానము' పై జర్మనీ నుండి వచ్చిన డోరిత్ వార్నింగ్, అల్‌మోరా నుండి వచ్చిన చౌపల్ భూపేంద్ర "ప్రశిక్షకుని పని" అంశంపై మాట్లాడారు. రెండవరోజు సో॥ అజయ్‌భట్టర్ 'ప్రశిక్షకుని పాత్ర మరియు బాధ్యత' అంశంపై మాట్లాడగా, ఇటలీ నుండి వచ్చిన ఫౌస్టో రూస్సో 'భక్తిభావం యొక్క వైఖరి', మూడవరోజు మ్యూనిచ్‌ను చెందిన ఓట్టో రైచెనెదల్ 'ప్రేమ మరియు శరణాగతిల ప్రవృత్తి', కెనడాకు చెందిన ఈస్పీన్ ప్రిస్‌లేండ్ పూజ్య గురుదేవులు బాబూజీ మహరాజ్ గారితో తన పరిచయాలనుండి కథలరూపంలో "ప్రశిక్షకురాలిగా నేను నేర్చుకున్నది ఏమిటి" అను అంశంపై మాట్లాడారు. తిరుప్పూర్‌కు చెందిన ఎన్. ప్రకాష్ కార్యక్రమ సమన్వయ వేత్త, 'వారిని అనుసరించటం' శీర్షికపై గత మూడు రోజుల కార్యక్రమాలు చర్చలు, విశదీకరించిన మూలాన్ని మరియు మాస్టర్‌ను అనుకరిస్తూ మన వైఖరిని భవిష్యత్ కార్యంపై దృష్టి సాగించాలంటూ ముగింపు సందేశమిచ్చారు. భవష్యత్‌లో ఈ శిక్షణా కార్యక్రమములు భారతదేశంలో భిన్న భిన్న ప్రాంతాలలో నిర్వహించబడతాయి.

## ఉగ్రవాదం అంటే అవగాహన, ఉగ్రవాదం పట్ల స్పందన

'ఉగ్రవాదం అంటే అవగాహన, ఉగ్రవాదం పట్ల స్పందన' – అనే అంశంపై జరిగే సదస్సుకు పూజ్య గురుదేవులు, సో॥ఎ.పి. దుర్రై, జాయింట్ సెక్రటరీని, సో॥ శరత్ హెగ్డే, జోన్-ఇన్‌ఛార్జి, కర్ణాటకను ప్రతినిధులుగా పంపించారు. దీనిని బెంగుళూరులో ఫిబ్రవరి 22నుండి 24 వరకూ, ఎక్యుమెనికల్ క్రిస్టియన్ సెంటర్ (ECC) వారు నిర్వహించారు. ఈ సదస్సు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి, వివిధ మతాల నుండి వచ్చిన ప్రతినిధులకు తమ భావాలను వ్యక్తపరచే అవకాశం కలిగించింది. వివిధరంగాలకు చెందిన నిపుణులు తమ ఆలోచనలను పంచు కోవడానికి, ఒక పానల్ చర్చ నిర్వహించారు.

ECC డైరెక్టర్ డా॥ మనీ చాకో గారు తన ప్రారంభోత్సవ ప్రసంగంలో, మొత్తం విశ్వానికి సంబంధించిన నైతికత అవసరం, మతానికి అతీతంగా దృష్టిని స్తరించవలసిన ఆవశ్యకతనూ, చెయ్యవలసిన కృషినీ ప్రస్తావించారు. ICSA డైరెక్టర్ డా॥ మోజెస్ మనోహర్ తన అధ్యక్ష ప్రసంగంలో, ఈ సమస్యను క్రొత్త దృక్పథలో చూడవలసిన అవసరాన్ని, ప్రభుత్వానికి ఉండవలసిన గ్రహణశక్తి అవసరాన్నీ, మతపరమైన సంస్థలు ప్రజలను తమ అంతఃకరణను అనుసరించాలని వినతి చెయ్యాల్సిన అవసరం గురించీ మాట్లాడారు.

సో॥ దుర్రై, పానల్ చర్చలో మాట్లాడుతూ మతానికి అతీతంగా ఆధ్యాత్మికతలోనికి ఎదగవలసిన అవసరాన్ని గురించీ, వ్యక్తి తన అంతరంగములోని మార్పుద్వారా సమాజంలో సమిష్టిగా మార్పు సంభవిస్తుందనీ అన్నారు.

ఈ సదస్సులో పాల్గొన్న వారందరూ ఇంచుమించుగా ఈ చర్చను హర్షించారు. కాని మతంలో లోతుగా నాటుకుపోయిన వారికి మాత్రం చెప్పుకోదగ్గ ప్రభావమే ఉంది.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## సోదరీలకై వర్క్‌షాప్



ఇండోర్ సెంటర్‌వారు మార్చి 21న కొత్త తరహాలో సోదరీల కొరకై ఒక వర్క్‌షాప్‌ను ఒకపూట కార్యక్రమంగా నిర్వహించారు. కార్యక్రమం యొక్క అంశం: "సోదరి అభ్యాసీలు వ్యక్తపరుస్తున్న విభిన్న ప్రాంతాలతో సాధనయందు సమతుల్యత". ఇండోర్‌నుండి మరియు చుట్టుప్రక్కల సెంటర్ల నుండి వచ్చిన దాదాపు 100 మంది సోదరీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సో॥ విజయదేశ్‌పాండే మాట్లాడుతూ స్త్రీ, పురుషులిరువురికి ఒకే విధమైన సాధన ఉండే, అనంతతత్వంతో విలీనం అయ్యే ఆత్మ ఇరువురిలోనూ ఒకటే అయినప్పటికీ ఈ భూమిపై విభిన్న పాత్రలను నిర్వర్తించడానికి రెండు లైంగికతలు ఉన్నాయి. మనం కూడా అదే విధంగా కొత్త పంథాలో నిర్వర్తించాలని మన ప్రియతమ గురువర్యులు ఏ విధంగా మనలను కోరుతున్నారో అర్థం చేసుకోవడం ఎంతో అవసరం. గృహిణిగా, ఉపాధ్యాయురాలిగా, వైద్యవృత్తిలో ఉన్నవారిగా లేదా మెజిస్ట్రేట్‌గా తను బాధ్యతలను నిర్వర్తిస్తూ అదే విధంగా తాము చేయు సాధనలో అనుభవాలను సోదరీలు అందరితో పంచుకున్నారు.

వర్క్‌షాప్ రెండవభాగంలో, సాధనలో వారెదుర్కొంటున్న సమస్యలలో ఏదేని ప్రత్యేక సమస్య గూర్చి మాట్లాడడానికి ఒక సామూహిక చర్చను ఏర్పాటు చేశారు. సోదర అభ్యాసీలు కిచెన్‌లో ఇతర ప్రదేశాలలో వలంటీర్ వర్క్ చేస్తూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు.


### ప్రచురణ విభాగం నుండి ఒక సందేశం

మాస్టరుగారు లాంఛనంగా ఇచ్చిన ప్రసంగాలూ, ఇతర ప్రసంగాలు అభ్యాసీలు తమ ఇ-మెయిళ్ళ ద్వారా అందరికీ పంచడం గమనించడమైనది. వాటిని మళ్ళీ ఇతరులకు పంపించడం, ఇలా ఒక గొలుసు - ప్రక్రియగా మారింది. అటువంటి వాటిల్లో ఉండే విషయం సరిగ్గా మాస్టర్ ఎలా చెప్పారో అలా తెలియజేయడం గాకుండగా, పంపించే వారి దృక్పథాలూ, వ్యాఖ్యలూ, పొరపాట్లూ ఉండే ప్రమాదం ఉంది - కాబట్టి ఇవి సంస్థకు అపాయకరం.

కాబట్టి ఇటువంటి అనధికార ప్రసంగాలు ఈ విధంగా అందరికీ పంపించటానికి అనుమతి లేదు, నిషిద్ధం/అనధికారం, అని దయచేసి గమనించండి. కాబట్టి అభ్యాసీ లందరికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఇటువంటి అనధికార ట్రాన్‌స్క్రిప్ట్‌లను, తత్సంబంధ మైనవేవీ కూడా ప్రసరణచేయకుండా సహకరించాలనీ, చేసేవారిని ప్రోత్సహించ కుండా, ఆపాలనీ కోరడమైనది. ఇటువంటి ప్రక్రియ జరుగుతున్న ఉదంతం ఏదైనా తెలిసినా, మీ దృష్టికి వచ్చినా వెంటనే publications.print@srcm.org కు తెలియజేయాలని ప్రార్థన.

మాస్టరుగారిచ్చిన అధికారికమైన ప్రసంగాలు మన మిషన్ వెబ్ సైట్‌లో (www.sahajmarg.org) లో, ఆయా సంఘటనలు జరిగిన కొద్ది రోజుల్లోనే చూడవచ్చు. ఇవి అందరికీ ఎప్పుడు చూసుకోవాలన్నా ఇక్కడ లభిస్తాయి.

## గతంలోకి తొంగి చూచుట




"పూజ్య బాబూజీ మహారాజ్ 1960 నుండి 1965 వరకూ భారతదేశం అంతటా పర్యటించారు. వారు ఢిల్లీ, విజయవాడ, హైదరాబాద్, బీదర్, సేడమ్, గుల్బర్గా, బీజాపూర్, హస్సన్, మైసూర్, బెంగుళూరు, తిరువన్నామలై, ట్రిచీ, తిరుపతి, కడప, చెన్నై, భోపాల్, ఒరై, లక్నో - ఈ ప్రదేశాలన్నీ బాబూజీ పర్యటించనున్నారని 1964-65లో సహజ మార్గ పత్రికలో వారి ప్రయాణ కార్యక్రమ వివరాలు ప్రచురించటం జరిగింది. ఈ పర్యటనలలో బాబూజీ చాలా వైవిధ్యమైన సందేశాలిచ్చారు. కొన్ని సందేశా లను సంక్షిప్తంగా ఈ క్రింద పొందుపరిచాం.

### సెప్టెంబరు 1960

"ఆధ్యాత్మికతలో అత్యావశ్యకమైనది మితం. ఈ పదానికి నిగూఢమైన అర్థం ఉంది. ఇది కేవలం ఇతరులకు అంగీకరించే విధంగా బాహ్యమైన ప్రవర్తనను మార్చునే విషయానికి మాత్రమే వర్తించేది కాదు, ఇది మొత్తం మానసిక, భౌతిక కార్యకలాపాలన్నిటికీ సంబంధించిన విషయం."

'మూలం: 'మెసేజస్ యూనివర్సల్', 'మెసేజ్ ఆఫ్ మై మాస్టర్'

### మార్చి 1964లో, బాబూజీ హోలీ సందర్భంగా ఇచ్చిన సందేశం

"గమ్యం చేరుకోవాలన్న పిచ్చి ఉన్నవాడే గమ్యాన్ని చేరుకోగలుగుతాడు. ఇదే ఏకైక మార్గం, దీన్ని అవలంబించిన ప్రతి ఒక్కరికీ విజయం తథ్యమే. కాని దీనికోసం నీ హృదయంలో 'బాధ'ను సృష్టించుకోవాలి. బాధ ఉందంటే దానికి నివృత్తి కూడా ఉండవలసిందే. అన్ని మార్గాల లక్ష్యం, సాధనల లక్ష్యం అదే."

"కార్యరూపం దాల్చినదేదైనా కూడా ఎప్పుడూ దైవ సంకల్పానికి అనుగుణంగానే ఉంటుంది. సమస్య ఎప్పుడొస్తుందంటే, దానికి మనం మన సంకల్పానికీ, చర్యకూ ముడిపెట్టి మన ప్రయత్నం వల్లనే వచ్చిందనుకున్నప్పుడే వస్తుంది. ఆ కారణం చేతనే విజయం సాధిస్తే సంతోషిస్తాం, విఫలమైతే నిరాశపడిపోతాం. మనలను బంధంలోనే ఉంచిపోయేలా చేసేది ఇదొక్కటే. ఈ అహంకార భావాలు లేనప్పుడే నిజమైన బలమైన శక్తి అవతరిస్తుంది. దీన్ని సాధించేది ఎలా? మన ఆత్మను దివ్యత్వం యొక్క మహాశక్తితో అనుసంధానం చేసుకోవటం ద్వారానే. ఆ విధంగా చేసినప్పుడు మనం దశలు దశలుగా పురోగమిస్తూ వారికి సన్నిహితంగా చేరుకుంటాం."

"కొంతమంది నా చెంత కూర్చొని కేవలం తన మనసుకు కాస్త ప్రశాంతతను చేకూర్చుకోవచ్చును. ఇది నాక్కూడా కొంత ఊరటనిస్తుంది. ఎందుకంటే కనీసం కొంతసేపైనా నేను వాళ్ళకి కాస్త సుఖాన్ని ఇవ్వగలిగినందుకు. కాని కేవలం అదొక్కటే సరిపోదు. కొంతమంది కేవలం సాటి మానవుడన్న భావంతో లేక స్నేహభావంతో నాతో కూడి ఉండవచ్చు. సాక్షాత్కారం అనేది వారిదృష్టిలో ఉండదనుకోండి. ఇదైనా నాకు తక్కువేమీ కాదు, ఎందుకంటే ఎవరి హృదయంలో నైనా నా పట్ల ప్రేమ కనపడితే నాకు సంతోషం కలిగి మళ్ళీ బలం వచ్చినట్లుం టుంది. కాని ప్రేమించటానికి కాని ఇష్టపడటానికి కాని ఎన్నో ఉండగా నాకోసం ఎవరైనా ఎందుకు ప్రాకులాడాలి. కేవలం ఎవరైతే తనను తాను పోగొట్టుకుని, సర్వమూ పోగొట్టుకోవాలనుకుంటున్నారో, అటువంటివారు మాత్రమే బహుశా నావైపు మొగ్గు చూపగలుగుతారు. నా మనోప్రవృత్తి చాలా విచిత్రమైనది. నన్ను నేను సంపూర్ణంగా పోగొట్టుకున్నందుకు, ఇతరులు నన్ను వెదకి వెలికి తీయాలని కోరుకుంటాను."

"మూలం: 'సహజ మార్గ్' పత్రిక, జూలై 1964".

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## 2009 వ్యాసరచనా కార్యక్రమము, సర్టిఫికేట్ల ప్రదానం

2009 ఆగష్ట్ 12వ తేదీన అంతర్జాతీయ యువత దినోత్సవమున భారతదేశం మరియు భూటాన్‌లోని యునైటెడ్ నేషన్స్ సమాచార కేంద్రము వారు శ్రీ రామ చంద్ర మిషన్‌తో కలసి నిర్వహించిన వ్యాసరచనా కార్యక్రమము, మాస్టర్‌గారి సందేశమును పిల్లల ద్వారా వారి కుటుంబాల వరకూ విస్తృతపరచడానికి చేసిన ఒక బృహత్ కార్యము.

పర్వతమంత ఎత్తులో ఉన్న వ్యాసపత్రాలను చదివి వాటిలోనుండి సరైన వాటిని ఎంచడం అనేది పెద్ద పని. భారతదేశము నలుమూలలనుండి వలంటీర్లు ఈ పనిని చేపట్టి జాతీయ, జోన్ మరియు స్కూల్ స్థాయిలో పత్రాలను ఎంచడం జరిగింది. అన్ని విద్యా కేంద్రాలలో, అసాధారణమైన వ్యాసాలను వ్రాసిన విద్యార్థులను సత్కరించడానికై బహుమతి ప్రదానోత్సవము ఒకదానిని నిర్వహించారు. పిల్లలతో, తల్లిదండ్రులతో, స్కూలు సిబ్బందితో మిషన్ గూర్చి మరియు వ్యాసరచన కార్యక్రమం వెనుకగల తత్వాన్ని గూర్చి మాట్లాడి వివరించేందుకు కూడా అవకాశము ఆయా కేంద్రాలకు కలిగింది. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో విలువలను తీసుకురావడానికై మిషన్ చేయు ప్రయత్నం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరచారు. సహజ మార్గ విధానం పట్ల ముగ్ధులై చాలామంది మిషన్ గూర్చి ఇంకా తెలుసుకోవాలని లేదా ఇందు చేరడానికి కుతూహలం చూపారు. మిషన్ కొరకు విభిన్న సామర్థ్యాలతో పనిచేయుటకు అనేకమందిని ఈ కార్యక్రమము అవకాశాన్ని కలిగించింది. దేశవ్యాప్తంగా సెంటర్ల వారీగా సర్టిఫికెట్స్ పంపకము జరపబడిన సమాచారము క్రింద ఇవ్వబడినది.

### పట్టాంబి, కేరళ

ఫిబ్రవరి 21నాడు 32 మంది విద్యార్థులు సత్కరింపబడ్డారు. సో॥ క్రిష్ణన్ వి.ఎ., సో॥ శశికుమార్ కె.పి. మరియు సో॥ నారాయణన్ శ్రోతలనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ భావనలను పంచుకుంటూ ఈ అంశాలు నూతనంగా, ఆకర్షణీయంగా, ప్రస్తుతకాలానికి సంబంధించి ఉన్నవని అన్నారు.

### అహ్మదాబాద్

దాదాపు 190 విద్యాసంస్థలు అహ్మదాబాద్‌లోని తమతమ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా 8500 మందికి పైగా ఇందు పాల్గొని ఆయా వర్గాలలో వ్యాసరచనలు చేశారు. వారిలో ప్రాంతీయంగా ఆరుగురు ఎన్నికైనారు. అహ్మదాబాద్‌లో ఎన్నో ఏళ్ళ నుండి సాధన చేస్తున్న అభ్యాసీలు, అదాలజ్ యోగాశ్రమములో ఫిబ్రవరి 28 తేదీన గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ పంచారు. దాదాను 1200 ఆహ్వానితులు (తల్లిదండ్రులు మరియు పాల్గొన్నవారు) ఇందు పాల్గొన్నారు.

### మొరాదాబాద్

దాదాపు 84 స్కూళ్ళ నుండి 6700 మందికి పైగా విద్యార్థులు జిల్లానుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 24న యోగాశ్రమము నందు జరిగిన ఉత్సవంలో సో॥ షర్వణ్ కుమార్ (CIC) మరియు సోదరి ఛావి అక్కడకు వచ్చి వారి నుద్దేశించి మాట్లాడారు. పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్, స్కూళ్ళు, కాలేజీలకు గుర్తింపు పత్రాలను అందచేశారు. ఛీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మొరాదాబాద్, శ్రీరాంమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉన్నతమైన ఈ కార్యక్రమం ద్వారా నైతిక విలువలను పిల్లలకు బోధించు మిషన్ ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు.




### అభేదోన్‌పుర, ఉత్తరప్రదేశ్

వివిధ కాలేజీలు మరియు స్కూళ్ళ నుండి ఫిబ్రవరి 21న జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 180 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు హాజరైనారు. విద్యార్థులను మరియు వారి సంరక్షకులను సర్టిఫికెట్స్ అందచేసిన తరువాత వ్యాసరచన యొక్క ఉపయోగాల గూర్చి ప్రసంగించారు.

### కొల్హాపూర్, మహారాష్ట్ర

ఫిబ్రవరి 18న ఈ సదస్సును ఏర్పాటు చేయగా మొత్తం కలిపి 75 పాఠశాలలు, 6 కళాశాలలు పాల్గొనగా, దాదాపు 3500 వ్యాసరచనలను సేకరించడమైనది. మహారాష్ట్ర ZIC సో॥ సుభాష్ వైద్య సభనుద్దేశించి మాట్లాడారు.

### ఔరంగాబాద్, మహారాష్ట్ర

ఫిబ్రవరి 27న బహుమతి ప్రదానోత్సవాన్ని ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు స్కూళ్ళ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు.

### నాగ్‌పూర్, మహారాష్ట్ర

24 పాఠశాలల నుండి వెయ్యిమంది విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొన్నారు. గాంధీనగర్ ఆశ్రమంలో మార్చి 7వ తేదీన సర్టిఫికెట్స్ అందచేయడం జరిగింది.

### ఇండోర్

ఫిబ్రవరి 21వ తేదీన దాదాపు 24 సెంటర్లవారు ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించారు. వలంటీర్ బృందాలు ప్రతీ స్కూల్‌కు వెళ్ళడమే కాక, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించుటకై వారి ఇండ్లకు కూడా వెళ్ళారు. అందుకు ప్రతిస్పందన వాస్తవమైన ప్రేరణతో కూడినదై అధికసంఖ్యలో అందరూ చిన్న, చిన్న సెంటర్లకు కూడా విచ్చేసారు. ఈ ఓపెన్‌హౌస్‌ల ద్వారా 3000 నుండి 3500 వరకూ అతిథులకు సహజ మార్గం గూర్చి అవలోకింపచేయడమైనది.

### బెంగుళూరు

ఫిబ్రవరి 21న బెంగుళూరు ఆశ్రమంలో, ఈ జోన్‌కు సంబంధిత సర్టిఫికెట్స్ అందరికీ అందచేయడమైనది. ప్రతీ విభాగంలో మొదటి బహుమతి గ్రహీతలు తమతమ వ్యాసాలను పైకి చదివి వినిపించవలసి ఉంది. వీరిలో ప్రతీ ఒక్క విద్యార్థి వారికి ఇచ్చిన అంశాలపై గుర్తించతగ్గ విశ్వాసాన్ని, నిగూఢమైన ఆలోచనా సామర్థ్యాన్ని చూపారు. విలువలను వైజ్ఞానిక ప్రయోగాల ద్వారా ఎలా నేర్చుకోవచ్చునో చూపు VBSE ప్రయోగాల ద్వారా ప్రగాఢ విశ్వాసము గల అభ్యాసీల చిన్న పిల్లలు విచ్చేసిన వారి హృదయాలను హత్తుకున్నారు. మాస్టర్‌గారి ఒక లఘు చిత్రాన్ని ప్రదర్శించిన తరువాత సో॥ మాధురీ వెంకట్ సహజ మార్గ లక్ష్యము గూర్చి సంక్షిప్తంగా పరిచయాన్నిచ్చారు.

### భావ్‌నగర్, గుజరాత్

సిల్వర్ బెల్ ధ్యానమందిరం నందు ఫిబ్రవరి 21న సదస్సు ఏర్పాటు చేయడమైనది. వ్యాసరచన సమన్వయకర్త సోదరి వృశిక, భావ్‌నగర్ గణాంకాలను

తెలుపగా, వ్యాసరచన సమన్వయ కర్త సో॥ వినయ్ (నవసారె), భావ్‌నగర్ CIC సో॥ ధర్మేష్‌భాయ్ సభనుద్దేశించి మాట్లాడారు.

### భుజ్

భుజ్, సహయోగ్ హాల్‌నందు ఫిబ్రవరి 27వ తేదీన దాదాపు 250 మంది ఆహ్వానితులతో సమావేశం ఏర్పాటుచేశారు. వ్యాసరచనలో పాల్గొన్న 32 పాఠశాలలు మరియు ప్రధానోపాధ్యాయులందరూ, తల్లిదండ్రులు అదే విధంగా సర్టిఫికెట్స్ అందుకోబోవు విద్యార్థులను ఆహ్వానించారు. శ్రీ మహేంద్రసింగ్ ముఖ్య అతిథి. CIS సోదరి హర్షాచౌహాన్ మరియు వ్యాసరచన సమన్వయకర్త సో॥ గోపి త్రివేది ఆహ్వానితుల నుద్దేశించి ప్రసంగించారు.

అదే విధంగా గాంధీధామ్ సెంటర్‌లో కూడా జరిగింది. అంజర్ ప్రాంతపు యం.యల్.ఏ. ముఖ్య అతిథి కాగా గాంధీధామ్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా ఆహానించారు. 180 మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమానికి విచ్చేసారు.

### చండీఘర్

ఈ సంవత్సరము పంజాబ్ యూనివర్సిటీలోని వివిధ బోధనా విభాగాలు, చండీఘర్ పంచకుల మరియు మొహాలి నుండి మరియు 16 పాఠశాలలు, నాలుగు కళాశాలల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 28న ఒక సభలో జోన్ స్థాయిలో నెగ్గిన విద్యార్థులను అభినందించారు. జోన్ సమన్వయకర్త సోదరి కన్నన్ సచ్‌దేవ, సోదరి గురుదేవ్‌కౌర్ మరియు సోదరి సుదర్శన్‌లు ప్రసంగించారు. జోన్‌లో నెగ్గిన 27 మందికి ZIC సో॥ Maj.Gen. హరిభజన్‌సింగ్ బహుమతులను అందచేసారు.

### లూథియానా

ఏప్రిల్ 11న పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జాకబ్ హాల్‌నందు జోనల్ 8 మందిని, జిల్లా స్థాయిలో 40 మంది విద్యార్థులను సత్కరించారు. జోనల్ స్థాయి విద్యార్థులకు ఒక సర్టిఫికెట్, ఒక పుస్తకంతో పాటు మెమెంటోను ఇవ్వగా ఇతరులకు పుస్తకం, మై మాస్టర్, మరియు ఒక సర్టిఫికెట్‌ను ఇచ్చారు. సెయింట్ థామస్ స్కూల్ 'బెస్ట్ పార్టిసిపేషన్' బహుమానాన్ని గెలుచుకుంది. పేరు గాంచిన విద్యావేత్తలు డా॥ యం.ఏ. జహీర్, డా॥ ప్రేమ్‌కుమార్ మరియు ZIC సో॥ Maj.Gen. హరిభజన్‌సింగ్‌లు ఈ సందర్భానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### పానిపట్

ఏప్రిల్ 4న పానిపట్ సెంటర్ వారు పానిపట్ రిఫైనరీ ఆఫీసర్స్ క్లబ్‌నందు ఏర్పాటు చేసిన సదస్సులో 35 మంది విద్యార్థులను సత్కరించారు. ముఖ్య అతిథులు శ్రీ రాజ్‌కుమార్ ఘోష్ మరియు అశ్వనీశర్మలు గెలుపొందిన వారికి బహుమతుల నందచేసారు. స్థానిక అభ్యాసీలందరూ ఈ సదస్సుకు హాజరైనారు.

### కోయంబత్తూరు

ఫిబ్రవరి 22న, దాదాపు 60 పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి నచిపాళయం ఆశ్రమానికి వచ్చారు. CIC సో॥ కె.ఆర్. వైద్యనాథన్ పాల్గొన్న వారిని ఆహ్వానించగా, తదుపరి సో॥ టి.ఎస్. మనియం మరియు సోదరి కె.ఈశ్వరిలు ప్రసంగించారు. సో॥ వెంకట్‌రామన్ పుస్తకాలతో కలిపి సర్టిఫికెట్స్‌ను విద్యార్థులకు అందచేసారు. ఈ సెంటర్‌నుండి జోన్‌కు ఎన్నికైన నలుగురికి 'మై మాస్టర్' పుస్తకంలో వారు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. నాలుగు విద్యాసంస్థలకు ప్రశంసాపత్రాలను అందచేసారు.




### గౌహతి

ఏప్రిల్ 4వ తేది సో॥ సిద్ధేశ్వర్ పాండే ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, గౌహతి చుట్టుప్రక్కల స్కూలు స్థాయిలో రెండు ఉత్తమ వ్యాసాలకు ఎన్నికైన 90 మంది గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఒక ప్రజంటేషన్‌ను సో॥ అశోక్‌సేన్ గుప్తా అందించారు. తదుపరి సంక్షిప్తంగా ఒక ప్రశ్నోత్తరాల సదస్సు కూడా జరిగింది.

### హుబ్లి, కర్ణాటక

హుబ్లి, ధార్వాడ్‌ల నుండి వచ్చిన వలంటీర్లకు సోదరభావము, అత్యుత్సాహము ఈ కార్యక్రమము ద్వారా ఉత్పన్నమైనవి. ముఖ్య అతిథి, శ్రీ విష్ణుభాస్కర్ భట్, ప్రస్తుత కాలంలో సమాజంలో ఇటువంటి కార్యం యొక్క ప్రాధాన్యతను గూర్చి మాట్లాడారు. ఎటువంటి ప్రచారము లేకుండా పనిచేయుటకు అటువంటి మిషన్ ఒకటి మనుగడలో ఉన్నదని వారికి తెలియదట. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సారంగ్‌మత్, తాము బోధించే వాటిని ఆచరణలో చూపే సంస్థలు, వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని, SRCM తాను బోధించు వాటిని చేసి చూపడం తాను కనుగొన్నానని అన్నారు. సుమారు 70 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చారు. యువత మరియు చిన్న పిల్లలు ప్రదర్శించిన రెండు చిన్న నాటికలు వినోదభరితమై, అందరూ వాటిని మెచ్చుకున్నారు.

### లక్నో

లక్నోలో 180 మంది పాఠశాల మరియు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. సో॥ యు.ఎస్. బాజ్‌పాయ్ ఆయా విభాగాలలో గెలుపొందినవారికి బహుమతులను అందించారు. ZIC సో॥ శ్యామ్‌జీ మెహరోత్రా ఈ సందర్భంగా మాట్లాడారు.

### తేజ్‌పూర్

ఏప్రిల్ 11న గెలుపొందినవారు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి దాదాపు 200 మంది అతిథులు విచ్చేసారు. కొందరు అభిలాషకులు సాధనను ప్రారంభించడానికై ఉత్సుకతను చూపారు. మిషన్ ప్రార్థనతో కార్యక్రమము ముగిసింది.

### త్రిస్సూర్, కేరళ

ఫిబ్రవరి 28 ఆదివారం త్రిస్సూర్ యోగాశ్రమమునందు సో॥ టి.పి. నారాయణన్ CIC, వివిధ పాఠశాలలు కళాశాలలనుండి వచ్చిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. 31 పాఠశాలలు మరియు కళాశాలల నుండి దాదాపు 800 మంది విద్యార్థులు ఈ వ్యాసరచనలో పాల్గొన్నారు. సో॥ ఎ. మాధవన్, కేరళలో SMRTI సమన్వయకర్త సంక్షిప్తంగా మాట్లాడారు. సో॥ కె.యు. మోహన్, ZIC విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను మరియు విద్యాసంస్థలకు ప్రశంసాపత్రాలను అందచేసారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలు

### మొరాదాబాద్

ఎటిపి స్థాయి-1 ను మార్చి 7న మొరాదాబాద్ సెంటర్‌లో నిర్వహించారు. సో॥ సుధాంశు 30 మంది అభ్యాసీలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పూజ్య బాబూజీ మరియు మాస్టర్‌గారి అరుదైన దృశ్య శ్రవణాలను తిలకించిన అభ్యాసీలు ఎంతో ఆనందానికి లోనయ్యారు. తదుపరి ఇటువంటి తరహా శిక్షణా కార్యక్రమము కొత్త అభ్యాసీలకు ఉపయోగకరమైనదని, ఇప్పుడు తమకు పద్ధతి ఎడల ఎంతగానో స్పష్టత చేకూరినదని, లక్ష్యాన్ని సాధించడానికై తాము ప్రేరణను పొందామని చాలామంది తమ భావనలను తెలియచేసారు.

### నకొట

ఎటిపి స్థాయి-1, ఏప్రిల్ 4వ తేది ఆదివారం, 24 మంది అభ్యాసీలు పాల్గొనగా సో॥ రాజీవ్‌కుమార్ దీనిని నిర్వహించారు.

### శ్రీవిల్లిపుత్తూర్

విరుధ్‌నగర్ జిల్లాలోని ఈ సెంటర్‌నందు మార్చి 7వ తేదీన సోదరి బి. పొన్నుతాయి మరియు సో॥ వి. బాలసుబ్రహ్మణ్యంలు నిర్వహించారు. శ్రీవిల్లి పుత్తూర్, రాజపాళయం, తిరుతంగళ్ మరియు శివకాశి సెంటర్లనుండి దాదాపు 25 నుండి అభ్యాసీలు ఇందు పాల్గొన్నారు. కొత్తవారికే కాక ఇతరులకు కూడా ఈ కార్యక్రమం ఉపయుక్తమైనది అభ్యాసీలు భావించారు.

### కర్నూలు

ఫిబ్రవరి 28న, దాదాపు 23 మంది కొత్త అభ్యాసీలకు ఎటిపి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్సాహంతో ముఖాముఖీ చర్చలలో ఎన్నింటినో విపులీ కరించడమైనది. తమ సాధన యొక్క ప్రాథమికతకు సంబంధించిన ప్రశ్నలు దృశ్య శ్రవణవివరణల ద్వారా మాస్టర్ స్పష్టీకరించారని కూడా వారు తమ ఆలోచనలను అందరితో పంచుకున్నారు.

### బళ్ళారి

ఫిబ్రరి 14న బళ్ళారిలోని సో॥ సోంత సుధాకర్ ఇంటగల ధ్యానమందిరంలో ఎటిపి నిర్వహించారు. కన్నడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 25 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సో॥ నిజలింగప్ప, సో॥ ప్రహ్లాద్ పక్‌నికర్ మరియు సో॥ రాజు కశంపూర్‌కర్‌లు ఈ సందర్భంగా మాట్లాడారు. అభ్యాసీలు ఎంతగానో లబ్ధిని పొందామన్న భావనను వ్యక్తపరుస్తూ ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని భావించారు.

### సిక్కా

జాంనగర్‌కు కొత్తగా అభివృద్ధి చెందిన శాటిలైట్ కేంద్రమైన సిక్కా ఒక మారుమూల ప్రాంతము. 60కి పైగా అభ్యాసీలు ఇక్కడ ఉన్నారు. ఏప్రిల్ 11న అహ్మదాబాద్ నుండి వచ్చిన సో॥ అంకిత్‌వ్యాస్ శిక్షణను నిర్వహించారు. హిందీలో స్లైడ్స్‌ను సో॥ అంకిత్ వివరిస్తుండగా డెలిగేట్స్ అందరిలో ఉత్సాహము కనపడింది. మాస్టర్‌గారి ప్రసంగాలలో భాగాలను చూపునపుడల్లా కార్యక్రమంలో అందరూ వారి సన్నిధిని అనుభూతి చెందారు.

### రాజ్‌నందగావ్

మార్చి 28న చుట్టుప్రక్కలనుండి వచ్చిన 54 మంది సోదరీ సోదరులను, సో॥ దీపక్ త్యాగీ, సో॥ విజయ్ అయ్యర్‌లు ఎటిపిని హిందీలో నిర్వహించారు. ప్రజంటేషన్ పట్ల అభ్యాసీలు ఎంతగానో ఆనందించి వారు విషయాలను చదివి ఆచరించవలసి ఉన్నందున మొదటిసారిగా పద్ధతితో తాము కలసినట్లుగా భావించారు. వీటన్నింటికీ మించి వారి ప్రశ్నలు మాస్టర్‌గారి సందేశాలతోను లేదా వారి వీడియో క్లిప్పింగులతోను సమాధానపడ్డాయి.

### పెండ్రా

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని పెండ్రా సెంటర్ ఒక మారుమూల ప్రాంతము. 58 మంది అభ్యాసీ సోదరీ సోదరులు గ్రామీణప్రాంతాలనుండి వచ్చిన 40మంది సోదరీలు ఉన్నారు. కానీ వారి సహకారము ఊహించవీలుకానిది. వాతావరణమంతా భండారా వలే ఉన్నది. సో॥ దీపక్‌త్యాగీ, సో॥ శ్రీనివాస్, సోదరి లలితాత్యాగీ ఎటిపిని నిర్వహించారు. దీనిని సో॥ స్వప్ననీల్ కత్రీ ఏర్పాటుచేశారు.

### రాయ్‌పూర్

ఏప్రిల్ 4న 52 మంది హాజరవ్వగా హిందీలో ఎటిపిని జరపగా అభ్యాసీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సో॥ దీపక్‌త్యాగీ ఆధ్వర్యంలో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఎటిపిని సో॥ విష్ణు ఉపాధ్యాయ్ సో॥ సతీష్ శర్మ మరియు సో॥ దేవ్‌నారాయణ్‌లు నిర్వహించారు.

### భిలాస్‌పూర్

మార్చి 7న హిందీలో ఎటిపిని జరపగా SMRTI వారిచే రూపొందించబడిన ఈ కార్యక్రమ విధానాన్ని అభ్యాసీలందరూ ప్రశంసించారు.

### దుర్గ్

ఫిబ్రవరి 21న హిందీలో ఎటిపిని జరుపగా, CIC సో॥ డి.కె. నిగమ్ దీనిని ప్రారంభించారు. 37 మంది అభ్యాసి సోదరీ సోదరులు ప్రశాంతమైన, ఉత్సాహ భరితమైన వాతావరణములో ఇందు పాల్గొన్నారు. దీనిని ZIC సో॥ దీపక్ త్యాగీ, సో॥ శ్రీనివాస్ దేశ్‌ముఖ్‌లు నిర్వహించారు. కుతూహలాన్ని రేకెత్తించే విధంగా ఉన్న ప్రశ్నోత్తరాల సదస్సును అభ్యాసీలు మెచ్చుకున్నారు. దీనిని సో॥ దీపక్ త్యాగీ రూపొందించారు.

### జాంనగర్

పూర్తిగా నిండి ఉన్న టౌన్‌హాల్‌లో "సమతుల్యమైన మనుగడ మరియు ధ్యానం" అను అంశంపై ఒక సెమినార్ ప్రారంభమయ్యింది. సెమినార్‌కు ఆహ్వానిస్తూ అభ్యాసీలు తమ స్నేహితులు, బంధువులు మరియు సహోద్యోగులకు సహజ మార్గాన్ని పరిచయం చేసి, దానిపై చర్చించేందుకు అభ్యాసీ దానిని అవకాశంగా తీసుకున్నారు. సెమినార్ సంప్రదాయబద్ధమైన నృత్య ప్రదర్శనలు రెండింటితో ప్రారంభమైనది. జెశ్రీబెన్ లాల్‌బాయ్, సహజ మార్గంలో తన అనుభవాలను పంచు కుంటూ ప్రస్తుత జీవనగతిలో ధ్యానంద్వారా సమతుల్యజీవనం యొక్క ఆవశ్యకతను విస్పష్టీకరించారు.

సో॥ హిరేన్‌బాయ్‌షా సహజ మార్గం ద్వారా ధ్యానాన్ని మరియు దైనందిన జీవితంలో దాని పాత్రను వివరించారు. సో॥ సురేష్ రాజ్‌గోపాల్ సహజ మార్గ విధానం యొక్క ప్రభావంతో మానవజీవనంలో అత్యున్నతమైన ఆధ్యాత్మిక లక్ష్యాన్ని పొందవచ్చునని, వ్యక్తి తన ఆధ్యాత్మిక ప్రగతికై ఏమాత్రం ప్రభావం పడకుండా తన ప్రాపంచిక జీవనాన్ని ఏ విధంగా గడపవచ్చునో కూడా తెలియచేసారు.

ప్రసంగముల తరువాత శ్రోతలకు వక్తలతో, SRCM వలంటీర్లతో ముచ్చటించే అవకాశం కలిగింది. కొందరు సహజ మార్గం గూర్చి మరింతగా తెలుసుకోవాలని అనుకుంటే, మరికొందరు పద్ధతిలో చేరాలని కోరుకున్నారు.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

కాంతి కేంద్రం

ఇప్పుడు ఆశ్రమం ఏ విధంగా విభిన్నంగా ఉంటుందో చూద్దాం. ఆశ్రమం కూడా సమర్థ గురువర్యునిచే శక్తిసంపన్నం గావించబడుతుంది. అచ్చట మనం ధ్యానం చేసే కొలది ఆ శక్తి నిరంతరమూ పెరుగుతుంది. ఆలయాలు క్రమంగా శక్తిహీనమైతే ఆశ్రమాలు క్రమంగా శక్తివంతమవుతాయి. కనుక 50 సంవత్సరాల తరువాతనో ఇది మరింత శక్తివంతంగానూ మరింత ఆహ్లాదకరమైన, సూక్ష్మాతిసూక్ష్మమైన వాతావరణంతో నిండి 'ఇదే స్వర్గము, ఇదే తేజోమయలోకము' అని మీరందరూ అనేటంతగా విరాజిల్లుతుంది.
జనవరి 7, 2004, ఒంగోలు ఆశ్రమం ప్రారంభోత్సవము

## ఒంగోలు ఆశ్రమము

**చిన్న పట్టణంలో పెద్ద హృదయాల సృష్టి.**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు ఒంగోలు ముఖ్యపట్టణం. 1969లో బాబూజీ మహరాజ్ చెన్నైకు ప్రయాణం చేస్తూ వారి రైలు తుఫాన్ వరదల కారణంగా ఏమీ అందని నిర్మానుష్య ప్రాంతంలో సుమారు 72 గంటలపాటు నిలిచిపోయింది అనే విషయం కుతూహలాన్ని కలిగిస్తుంది. ఒంగోలు మరియు ఉప్పుగుండూరు గ్రామం నడుమ ప్రాంతం అది. బాబూజీ మహరాజ్ ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక విత్తనాలు ఆ సమయంలో తప్పక వెదజల్లి ఉంటారు. ఈరోజు అందుకు ఫలితంగా కొన్ని వందలమంది అభ్యాసీల సహకారంతో పూర్తిస్థాయి సెంటర్, ఆశ్రమంతో ఇక్కడ నిలిచి ఉంది.



1990వ సంవత్సరము ప్రారంభంలో ఒంగోలులో మొదట ప్రశిక్షకులు సో॥ కె.కుప్పుస్వామి, కొందరు అభ్యాసీలు ఉండేవారు. 1994లో మిషన్‌లో చేరిన సో॥ బి. నాగేశ్వరరావు మిషన్ వ్యాప్తికి ఎనలేని సేవనందించారు. 1999లో అద్దంకి, మేడారమెట్ట, చీమకుర్తి గ్రామాలతో కలిపి ఒంగోలు పట్టణఅభ్యాసీలు సుమారు 350కి పెరిగింది. సో॥ నాగేశ్వరరావును ప్రశిక్షకునిగా నియమించగా, సత్సంగములు వారి ఇంట జరిగేవి.



ఆశ్రమ ఆవశ్యకతను ఎంతగానో భావించి, స్థానిక అభ్యాసీల సహకారముతో అయిదు ఎకరముల భూమిని ఆశ్రమము కొరకు మరియు నలభై తొమ్మిది ఎకరముల కాలనీ కోసం పర్ణమెట్ట గ్రామంలోని ఎస్.ఎన్.పడు మండలం, ఒంగోలు పట్టణం పొలిమేరలలో తీసుకోవడం జరిగింది.

పూజ్య గురుదేవులు 2000 డిసెంబర్ 22వ తేదీన శంకుస్థాపన చేసి నిర్మాణానికై ప్రణాళికను ఆమోదించారు. నిర్మాణపురోగతిని పర్యవేక్షించుటకై వారు తరువాత రెండుసార్లు ఇక్కడకు విచ్చేసారు. 2004, జనవరి 7న నూతన ఆశ్రమాన్ని ప్రారంభించి తన గురుదేవులు బాబూజీ మహరాజ్‌కు అంకితమిస్తూ, దీనికి **ధర్మాశ్రమము** అని పేరు పెట్టారు. ఆరువేల మంది అభ్యాసీలు ఈ సందర్భంగా ఇక్కడకు చేరారు. ఈ సందర్భంగా మాస్టర్ "ఇచ్చే హృదయాలు" (giving hearts) అనే అంశంపై మాట్లాడుతూ స్థానిక అభ్యాసీల ప్రయత్నంలో పరిమితిలేని విరాళాల ద్వారా మెట్రోపాలిటన్ సెంటర్‌కు సరితూగు అద్భుతమైన భవనాన్ని చిన్న పట్టణంలో నెలకొల్పారని అన్నారు.

ఈ భవనాలు (2000 మంది సరిపడే) విశాలమైన ధ్యానమందిరం మొదటి అంతస్థులో, ఎదురుగా ఉన్నతంగా కనిపించే మెట్లతో, బేస్‌మెంట్‌నందు ఒక డార్మిటరీ, మాస్టర్‌గారి కాటేజీ, కిచెన్, టాయ్‌లెట్స్ మరియు జనరేటర్‌గదితో ఉన్నాయి. పచ్చిక బయళ్ళు, నీడనిచ్చే చెట్లు చుట్టూ పరివేష్టించి ఉన్న ఆశ్రమం అందాన్నే అధికం చేసాయి. ఉచిత భోజనాన్ని అందచేయు ఆశ్రమాలలో ఒంగోలు ఆశ్రమము కూడా ఒకటి. ఇక్కడ ప్రతీరోజు ఉదయం సత్సంగము గం. 6.30ని॥లకు ఉంటుంది.







To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.